గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి

దోమ, ఫిబ్రవరి 18 : గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తున్నదని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. దోమ మండల కేంద్రంతో పాటు ఉదన్‌రావుపల్లి, లింగన్‌పల్లి, అయినాపూర్ గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా రూ.35లక్షలు మంజూరయ్యాయి. ఈ పనులను శనివారం రాత్రి జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలోని వీధుల్లో సీసీ రోడ్లను వేసి సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు అనిత, విజయాగోపాల్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేశ్‌గౌడ్, విజయ్‌కుమార్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, యాదయ్యగౌడ్, శ్రీకాంత్ రెడ్డి, యువకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


దోమలో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

యాలాల, ఫిబ్రవరి18: మండల కేంద్రంలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుంచి ముంజూరైన రూ.10 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ఆదివారం పీఏసీఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, కోఆప్షన్ జిల్లా అధ్యక్షుడు అక్బర్ బాబా కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీసీ రోడ్డు నిర్మాణ పనుల కోసం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాజేందర్ రెడ్డి తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని సంప్రదించగా వెంటనే నిధులను మంజూరు చేశారని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పనులను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

కులకచర్ల పీఏసీఎస్ చైర్మన్‌గా మొగులయ్య

కులకచర్ల, ఫిబ్రవరి 18 : కులకచర్ల పీఏసీఎస్ చైర్మన్‌గా తిర్మలాపూర్‌కు చెందిన కనకం మొగులయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కులకచర్ల పీఏసీఎస్ చైర్మన్‌గా ఉన్న బుయ్యని మనోహర్‌రెడ్డి తాండూరు ఎమ్మెల్యేగా ఎన్నిక కావడంతో ఆయన చైర్మన్ పదవికి రాజీనామా చేశారు. దీంతో చైర్మన్ పదవి ఖాళీగా ఉండడంతో వైస్‌చైర్మన్ నాగరాజ్‌కు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. పీఏసీఎస్ చైర్మన్‌ను ఎన్నుకునేందుకు డీసీవో శుక్రవారం నోటిఫికేషన్ జారీ చేసి, ఆదివారం డైరెక్టర్లు అందరూ పీఏసీఎస్ ఎంసీ కార్యవర్గ సమావేశానికి హాజరు కావాలని ఆదేశాలు జారీ చేశారు. అధికారుల సూచన మేరకు 13 మంది డైరెక్టర్లు సమావేశానికి హాజరయ్యారు. ముందుగా చైర్మన్ పదవి కోసం నామినేషన్ వేయాలని డీసీవో ఈశ్వరయ్య డైరెక్టర్లను కోరారు. తిర్మలాపూర్‌కు చెందిన డైరెక్టర్ కనకం మొగులయ్య నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఉదయం 10 గంటల నుంచి గంట వరకు ఒకే నామినేషన్ దాఖలైంది. మిగతా డైరెక్టర్లు ఎవరూ నామినేషన్లు దాఖలు చేయకపోవడంతో మొగులయ్యను ఏకగ్రీవంగా పీఏసీఎస్ చైర్మన్‌గా ఎన్నుకున్నారని డీసీవో ప్రకటించారు. దీంతో చైర్మన్ ఎన్నిక ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. కాగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి పీఏసీఎస్ చైర్మన్‌గా ఎన్నికైన మొగులయ్యను ఘనంగా సన్మానించారు. పీఏసీఎస్ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని, రైతులకు న్యాయం చేసేందుకు సొసైటీ సేవలు అందించాలని సూచించారు. అనంతరం పలువురు సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ 2 అధ్యక్షుడు భరత్‌కుమార్, మండల అధ్యక్షుడు ఆంజనేయులు, డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, ఎంపీటీసీ రాంలాల్, నాయకులు గోపాల్‌నాయక్, కృష్ణయ్య, స్వామి, బచ్చిరెడ్డి, శ్రీనివాస్, భాస్కర్, నర్సింహులు, వెంకటయ్య, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నాగరాజు, పీఏసీఎస్ సీఈవో బక్కారెడ్డి, పీఏసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.


మొగులయ్యకు నియామక పత్రం అందజేసిన అధికారులు, సన్మానం చేసిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

ఘనంగా పల్లకీసేవ..

పట్టణంలో శివస్వాముల పల్లకీసేవ ఊరేగింపు

కొడంగల్, ఫిబ్రవరి 18: శివ మాలధారణ చేసిన భక్తులు భక్తిశ్రద్ధలతో పల్లకీసేవను నిర్వహించి పట్టణంలో ఊరేగింపు నిర్వహించారు. ఆదివారం స్థానిక గాడిబావి శివాలయం నుంచి మహాదేవుడి ఆలయం వరకు శివస్వాములు శివుడి పల్లకీసేవ ఊరేగింపు చేపట్టారు. అంతకుముందు శివలింగానికి అభిషేకం చేసి పల్లకీసేవ ఊరేగింపును ప్రారంభించారు. మహాదేవుడి ఆలయానికి చేరుకున్న పల్లకీసేవ ఊరేగింపు అనంతరం శివలింగానికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దారి పొడవునా భక్తులు పల్లకీసేవకు మంగళహారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు.

బస్ కండక్టర్‌పై దాడి.. వ్యక్తిపై కేసు నమోదు

పెద్దేముల్, ఫిబ్రవరి 18 : ఆర్టీసీ బస్సులో విధుల్లో ఉన్న కండక్టర్‌పై చేయి చేసుకొన్న వ్యక్తిపై కేసు నమోదు చేశామని ఎస్సై గిరి తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు.. దోమ మండలం ఐనాపూర్‌కు చెందిన బుసని నాగయ్య (42) ఆర్టీసీ కండక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ నెల 17న విధుల్లో భాగంగా హైదరాబాద్‌కు వెళ్లాడు. తిరిగి వస్తున్న క్రమంలో మెహదీపట్నం బస్టాప్ దగ్గర బస్సు ఆగింది. అక్కడ మండల పరిధిలోని మన్సాన్‌పల్లికి చెందిన లక్ష్మీబాయి, తన ఏడేండ్ల కుమారుడితో కలిసి బస్సు ఎక్కింది. తనకు ఫ్రీ టికెట్ తీసుకొన్నది. కుమారుడికి తీసుకోమని కండక్టర్ అడుగగా గొడవ పడింది. మన్సాన్‌పల్లి గేటు వద్ద బస్సు ఆగగా.. అదే సమయంలో లక్ష్మీబాయి భర్త పాత్లావత్ శ్రీనివాస్‌కు గొడవ పడిన విషయం చెప్పింది. దీంతో ఆయన కండక్టర్ నాగయ్య విధులకు ఆటంకం కలిగించి ఆయన చెంపపై కొట్టి చేయి చేసుకున్నాడు. ఆయనను సముదాయించడానికి యత్నించిన బస్సు డ్రైవర్ వెంకటయ్యను దుర్భాషలాడాడు. ఈ ఘటనపై కండక్టర్ నాగయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు శ్రీనివాస్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తును చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

కులకచర్ల, ఫిబ్రవరి 18 : చౌడాపూర్ మండల పరిధిలోని మరికల్ గ్రామానికి చెందిన జర్నలిస్టు ఉదయ్ శంకర్ ఆదివారం ఉదయం గుండె పోటుతో మృతి చెందాడు. ఆయన అంత్యక్రియల నిమిత్తం టీయూడబ్లుజే ఆధ్వర్యంలో రూ. 16500 ఆర్థిక సాయం అందించారు. టీయూ డబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు శ్రీధర్, కోశాధికారి రాఘవేందర్ ఆధ్వర్యంలో ఆయన కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. కేఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉదయ్ శంకర్ కుటుం బానికి రూ.10వేలు ఆర్థిక సాయం అందించారు. ట్రస్టు చైర్మన్ శరత్‌కుమార్‌రెడ్డి అందుబాటులో లేక పోవడంతో ఆయన అనుచరుల ద్వారా ఆర్థిక సాయం అందజేశారు. చౌడాపూర్ తహసీల్దార్ ప్రభులు ఆదేశాల మేరకు ఆర్ఐ లింగయ్య రూ. ఐదువేలు సాయం అందించారు.

చలో సెక్రటేరియట్‌ను విజయవంతం చేయాలి

దోమ, ఫిబ్రవరి 18 : ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించనున్న చలో సెక్రటేరియేట్‌ను విజయవంతం చేయాలని సంఘం సభ్యులు కరణం శ్రీకాంతరావు, రాఘవేందర్‌రావు, చీలమంతుల చంద్రశేఖర్‌రావు తదితరులు ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో కోరారు. అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వాసుదేవ శర్మ పిలుపు మేరకు హైదరాబాద్ సెక్రటేరియేట్‌ను మధ్యాహ్నం 2 గంటలకు ముట్టడించనున్నట్లు తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి, దేవాదాయ శాఖ మంత్రికి వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. దోమ మండల పరిధిలోని అర్చకులు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

దోమ, ఫిబ్రవరి 18: మండల పరిధిలోని బొంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొంపల్లి ఎంపీటీసీ రాగాపురం రాములు,సీనియర్ నాయకుడు కిష్టాపురం రమేశ్, సంగయ్య యాదవ్, పవన్ యాదవ్, షఫీ, షేర్‌ఖాన్, వెంకటేశ్, జంగయ్య, అనంతయ్య, నర్సింహులు, రాజు, రహీమ్, ఇబ్రహీమ్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు వీరాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం

కులకచర్ల, ఫిబ్రవరి 18 : మండల పరిధిలోని ముజాహిద్‌పూర్ గ్రామంలో వీరాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సోమవారం ఉదయం ఆలయంలో స్వామివారికి అర్చన, పూజ, పల్లకీ సేవ కార్యక్రమాలు గ్రామ పెద్దల సమక్షంలో జరుగుతాయని తెలిపారు.

కొత్తపేటలో నిర్మిస్తున్న టిమ్స్ ఆస్పత్రి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

అందుబాటులోకి తేవాలి

● టిమ్స్ ఆస్పత్రి నిర్మాణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఎల్బీనగర్, ఫిబ్రవరి 18: కొత్తపేటలో టిమ్స్ ఆస్పత్రి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. కొత్తపేట గడ్డిఅన్నారం మార్కెట్ స్థలంలో నిర్మిస్తున్న టిమ్స్ ఆస్పత్రి నిర్మాణ పనులను ఎమ్మెల్యే పరిశీలించి.. మాట్లాడారు. అధునాతన ఆస్పత్రిలో పేదలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఆస్పత్రితో పాటు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో పోలీస్‌స్టేషన్, పార్కు, సబ్‌స్టేషన్, వాటర్ రిజర్వాయర్, ఒక కమ్యూనిటీ హాల్ నిర్మాణం జరుగుతోందన్నారు. ఆస్పత్రి ప్రాంగణంలో దేవాలయం, మజీద్ నిర్మాణం కూడా చేయిస్తున్నామని, రోగి సహాయకుల కోసం మరో ఐదు అంతస్తుల భవనాన్ని కూడా నిర్మిస్తున్నామని తెలిపారు. ఆస్పత్రి నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు, భద్రతను పాటిస్తూ చేపట్టాలని సుధీర్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనంతుల రాజారెడ్డి, తూర్పాటి చిరంజీవి, మధుసాగర్, కిరణ్, బంటి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

రైతుబంధు వేయండి

నవాబుపేట, ఫిబ్రవరి18: ప్రభుత్వం యాసం గి పంటకు రైతుబంధు వేయక కాలం గడుపుతున్నదని బీఆర్ఎస్ నవాబుపేట మండలం యూత్ నాయకులు గణపురం శాంతి కుమార్ అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో ఫిబ్రవరి నాటికి ఐదు ఎకరాలోపు ఉన్న వారికి పూర్తిగా రైతుబంధును వారి ఖాతాల్లో వేసిందని గుర్తు చేశారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రెండు నెలలు గడిచినా కూడా రెండు ఎకరాలోపు వారికి కూడా వేయలేదని ఆవేదన వ్యక్తంజేశారు. ప్రభుత్వం ఏర్పాటు అయినా నెల లోపు రెండు లక్షల రుణమాఫిని కూడా చేస్తామని హామి ఇచ్చినా మొదటికే దిక్కులేదని విమర్శించారు. ఇకనైనా ప్రభుత్వం రైతుల బాధలను దృష్టిలో ఉంచుకుని రైతు బంధు, రుణమాఫిని చేయాలని లేదంటే తగిన మూల్యం చెల్లించుకుంటుందన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

బడంగ్‌పేట, ఫిబ్రవరి 18: ఇరుకు రోడ్డులో ప్రైవేట్ స్కూల్ పెట్టకుండా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ 9వ డివిజన్ అధ్యక్షుడు నర్సిరెడ్డి ఆధ్వర్యంలో నందిహిల్స్ కాలనీవాసులు ఆదివారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి. సబి తా ఇంద్రారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. రోడ్డును సైతం ఆక్రమించుకొని నిబంధనలకు విరుద్ధంగా అక్ర మ నిర్మాణం చేపట్టారని వివరించారు. రోడ్డు ను మూసి వేసి నిర్మాణం చేపడుతున్నారని.. దీంతో కాలనీల్లో ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. కాలనీవాసులు విజ్ఞప్తి మేరకు డీఈవో, ఎంఈవోకు ఎమ్మెల్యే ఫోన్ చేసి కాలనీవాసులు ఫిర్యాదు మేరకు స్కూల్ నిలిపివేయాలని ఆదేశాలు జారీచేశారు. స్కూల్‌కు అనుమతి ఇవ్వకూడదన్నారు. ఇంటి నిర్మాణం చేసి స్కూల్ ఎలా పెడుతున్నారన్నారు. వజీర్ అనే వ్యక్తి స్కూల్‌కు అగ్రిమెంట్ చేసుకున్నట్లు వివరించారు.

టిప్పర్ ఢీ.. వ్యక్తి మృతి

కొడంగల్, ఫిబ్రవరి 18: టిప్పర్ ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన ఆదివారం మండల పరిధిలోని చిట్టపల్లిలో జరిగింది. ఎస్సై భరత్‌రెడ్డి తెలిపిన వివరా లు.. చిట్లపల్లి గ్రామానికి చెందిన నర్సప్ప బహిర్భూమి కోసం గ్రామ శివారులోకి వెళ్లాడు. అదే సమయంలో కొడంగల్ నుంచి రుద్రారం గ్రామానికి డస్ట్ లోడ్ తో వెళ్తున్న టిప్పర్ ఆయనను ఢీకొట్టిం ది. దీంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయనున్నట్లు ఎస్సై తెలిపారు.

అభివృద్ధి.. సంక్షేమానికి కృషి

● ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

బడంగ్‌పేట్, ఫిబ్రవరి 18 : బంజారా సోదరుల సంక్షేమానికి, అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నట్లు మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి తెలిపారు. ఆదివారం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పరిధిలో నిర్వహించిన శ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ 285వ జయంతి సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బంజారా సోదర, సోదరీమణులందరికీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. శాసనసభ ఎన్నికల్లో పెద్ద ఎత్తున తనను ఆశీర్వదించి గెలిపించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, అరకాల భూపాల్‌రెడ్డి, రవినాయక్, అనిల్ యాదవ్, రాజేందర్‌రెడ్డి, ధనలక్ష్మీ రాజు, అర్కల కామేశ్‌రెడ్డి, సిద్దాల బీరప్ప, గడ్డమీది లక్ష్మణ్, మేకల రవీందర్‌రెడ్డి, జటావత్ శ్రీనునాయక్, జటావత్ రవినాయక్, మాచర్ల అవినాశ్, వీర రాఘవరెడ్డి తదితరులు ఉన్నారు.

నిరంతరం పేదలకు అండగా..

కందుకూరు, ఫిబ్రవరి 18 : నిరంతరం పేదలకు అండగా ఉంటానని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. దెబ్బడగూడ గ్రామానికి చెందిన కీర్తనకు మంజూరైన రూ.1.50లక్షల ఎల్‌వోసీ లెటర్‌ను ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పేదలను ఆదుకోవడానికి సహకారం అందజేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పథకాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు కొలను విఘ్నేశ్వర్‌రెడ్డి, మంగలి రమేశ్ నాయి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

దెబ్బడగూడ గ్రామానికి చెందిన బాధితులకు ఎల్‌వోసీ లెటర్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

దాతల సహకారంతోనే ఆలయం అభివృద్ధి

కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయంలో చేపట్టిన పలు నిర్మాణాలను ప్రారంభిస్తున్న నేతలు

చంపాపేట, ఫిబ్రవరి 18: దాతల సహకారంతోనే కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయం ఎంతో అభివృద్ధి చెందుతుందని ఆలయ కమిటీ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి తెలిపారు. ఇటీవల ఆలయ అభివృద్ధిలో భాగంగా భక్తుల సౌకర్యార్థం దాతలు బసిగూడెం సుజాతాజంగారెడ్డి, నల్ల సుమితారఘుమారెడ్డి అందజేసిన రూ.4.50లక్షలతో రేకుల షెడ్డు, వేగేశ్న ఫౌండేషన్ రాజు అందజేసిన రూ.17లక్షలతో ఆర్ఓ వాటర్ ప్లాంట్, ఎండోమెంట్ విభాగం సాంక్షన్ చేసిన రూ.42లక్షలతో నిర్మించిన వాటర్ ట్యాంకును ఆదివారం ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాస శర్మ, ఆలయ పాలకమండలి చైర్మన్ నల్ల రఘుమారెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దాతలు బసిగూడెం జంగారెడ్డి, నల్ల రఘుమారెడ్డి, వేగేశ్న ఫౌండేషన్ రాజు, గార్లపాటి పురుషోత్తం, మంచుకొండ సురేందర్ గుప్తా, ఆలయ ధర్మకర్తలు, ఆలయ అర్చకులు పి.శంకర్ శర్మ, అనంత రామశర్మ, అంబ ప్రసాద్, సంతోష్ శర్మ, ఆలయ సిబ్బంది శ్రీనివాసరావు పాల్గొన్నారు.

యువత మత్తుకు దూరంగా ఉండాలి

సమావేశంలో మాట్లాడుతున్న డీసీపీ సునీతా రెడ్డి

బడంగ్‌పేట, ఫిబ్రవరి 18: యువత మత్తుకు దూరంగా ఉండాలని మహేశ్వరం డీసీపీ సునీతా రెడ్డి తెలిపారు. బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓమర్ ఫక్షన్‌హాల్‌లో ఇస్లాహి ముషాయిరా కమిటీ ఆధ్వర్యంలో మత్తు పదార్థాలతో కలిగే నష్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. యువకులు మత్తుకు బానిసలుగా మారినట్లు గుర్తిస్తే తల్లిదండ్రులు కఠినంగా వ్యవహరించాలన్నారు. పద్ధతి మార్చుకోకుంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మత్తు పదార్థాలను ఎవరైనా విక్రయించినట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. మెడికల్ షాపు యజమానులు కూడా డాక్టర్ రాసే మందులు మాత్రమే ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ ఉమామహేశ్వర్, బాలాపూర్ ఇన్‌పక్టర్ వెంకట్ రెడ్డి, పహాడీషరీఫ్ ఇన్‌స్పెక్టర్ గురువారెడ్డి, ఇస్లాహి ముషయిరా కమిటీ ప్రతినిధులు ఓమర్, జల్‌పల్లి చైర్మన్ అబ్దుల్లా, ఉమర్ బామ్, యూసూఫ్ పటేల్, శంషాద్దీన్ తదితరులు ఉన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

లేమూరులో వైద్య పరీక్షలు చేయించుకుంటున్న గ్రామస్తులు

కందుకూరు, ఫిబ్రవరి 18 : పేదలకు మెరుగైన వైద్యం అందించడానికి కృషి చేస్తున్నట్లు మదర్ గుడ్ హెల్త్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ శంకర్ తెలిపారు. ఆదివారం లేమూరు గ్రామంలో ఆరెంజ్ ఆస్పత్రి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి.. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్‌గౌడ్, సీనియర్ జర్నలిస్తు నరేందర్, ఢిల్లీ బాలకృష్ణ, రాణాప్రతిప్‌రెడ్డి, ఢిల్లీ గణేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

డాక్యుమెంట్లు పోయినవి

నేను, జవ్వల్ బుచ్చయ్య తండ్రి లేటు జవ్వల్ భీమయ్య, వయస్సు: 55 సం॥లు, వృత్తి: ప్రభుత్వ ఉద్యోగి, నివాసం: ఇం.నం. 12-20, APHB కాలనీ, చేవెళ్ళ గ్రామం, చేవెళ్ళ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలియజేయునది ఏమనగా నేను 12-02-2024 తేదీన చేవెళ్ళ నుండి మొయినాబాద్ మీదుగా హైదరాబాద్‌కు బస్సులో వెళుచుండగా నా యొక్క ఒరిజినల్ డాక్యుమెంట్లు అనగా (1) సర్వే నం.లు 88/A/1, 88/A2, 88/2 లోని మొత్తం విస్తీర్ణం ఎ.200 చ.గజాలకు సంబంధించిన రిజిస్టర్డ్ ఒరిజినల్ సేల్ డీడ్ డాక్యుమెంటు నం. 6713/2004, (2) ఒరిజినల్ పాన్ కార్డ్ నం. DNLPK6782E మరియు (3) ఆధార్ కార్డులను పోగొట్టుకున్నాను. ఎవరికైనా దొరికిన యెడల దిగువ ఫోన్ నంబర్‌ను సంప్రదించగలరు.
9866809054

WANTED

★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319440-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

PUBLIC NOTICE

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT CHEVELLA
O.S.No. 771 OF 2022

Between:
Mohammed Shaik Masood ... Plaintiff
AND
Mr. Farok Mohiuddin Taqee ... Defendant

To
Mr. Farok Mohiuddin Taqee S/o. Late Mr. Mohammed Manzooruddin, Aged about 53 years, Occ: Service, R/o. H.No.10-3-727/R, (192/3RT), Vijaya Nagar Colony, Humayun Nagar, Hyderabad.

Take notice that the plaintiff instituted the above case against you in O.S. No.771/2022 on the file of Hon'ble Junior Civil Judge at Chevella, which is posted on 18.03.2024 for Your appearance in person or through counsel on the above date at 10.30 AM else the matter will be decided as per Law.

// By Order of the Court //
M/S ARMAN LAW CONSULTANCY
SAFDAR MIRZA
Advocate, # 11-5-174
5th Floor, AR Tower, Red Hills, Hyderabad. Cell: 93943 24157

రక్తదానం ప్రాణదానంతో సమానం..

చంపాపేటలో రక్తదానం చేస్తున్న యువకులు

చంపాపేట, ఫిబ్రవరి 18: రక్తదానం ప్రాణదానంతో సమానమని అన్న యువసేన అధ్యక్షుడు రఘు ముదిరాజ్ తెలిపారు. ఆదివారం ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా చంపాపేట గాంధీబొమ్మ చౌరస్తా సమీపంలోని మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌లో రఘు ముదిరాజ్ ఆధ్వర్యంలో సంఘం బ్లెడ్ సెంటర్ సౌజన్యంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. సుమారు 50 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాశం శ్రీశైలం, అక్విల్ చందు, భరత్, శ్రీకాంత్, శంకర్ యాదవ్, వినోద్, వెంకటేశ్, సర్వేశ్‌గౌడ్, చింటూ, సతీశ్, శివ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు

ఉప్పల్, ఫిబ్రవరి 18: శిల్పారామంలో నృత్యప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఉప్పల్ శిల్పారామంలో చిన్నారుల సంగీత విభావరి ఆకట్టుకుంది. బీజీబీ లెర్నింగ్ సెంటర్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రదర్శనలు అబ్బురపరిచాయి. సంగీతం, పియానో, కీ బోర్డు, గిటార్, వీణ, తదితర సంగీత కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా కూచిపూడి, భరతనాట్యం ప్రదర్శనలు చేపట్టారు. వీటితోపాటు భగవద్గీత శ్లోకాలు నిర్వహించారు. శిక్షణ పొందుతున్న కళాకారులను ప్రోత్సహించాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పలువురు కళాకారులు, సందర్శకులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/శంకర్‌పల్లి/తాండూర్/కొడంగల్ } 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962